క్లుప్తంగా

దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా శంకర్‌రాజు



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం(2023–26) అధ్యక్షుడిగా భట్టు శంకర్‌రాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం భవన్‌లో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా శంకర్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణమూర్తి, కోశాధికారిగా బసవయ్య, ఉపాధ్యక్షులుగా బాపూరావు, ఎస్ శ్రీనివాస్, కృష్ణారెడ్డి, కార్యదర్శులుగా హన్మాండ్లు, పండరి, కోటిరెడ్డి, గోపాల్, మహిళ కార్యదర్శిగా సాయి ప్రసన్న, ముఖ్య సలహాదారుడిగా రాజన్న, న్యాయ సలహాదారుడిగా పెరుమాళ్ స్వామి, కార్యవర్గ సభ్యులుగా ప్రమోద్, అప్పారావు, వెంకటి, మల్లుగుండాలు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు రాజన్న, విజయ్‌కుమార్ తెలిపారు.

చక్రధర్‌నగర్‌లో పోలీసుకవాతు

నిజామాబాద్ రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎటువంటి భయాందోళన చెందకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని రూరల్ సీఐ వెంకటనారాయణ అన్నారు. రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చక్రధర్‌నగర్ కాలనీలో ఆదివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం పోలీసుల కర్తవ్యమని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఆర్ డీసీపీ గిరిరాజ్, ఏసీపీ కిరణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఎస్సై మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.

బర్ధిపూర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ సీఎస్ఐ వెస్లీ చర్చిలో సంఘకాపరి రెవరెండ్ దినకర్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ సబ్బాతు బడుల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘకాపరి ప్రత్యేక దైవ సందేశం వినిపించారు. 1780లో ఇంగ్లాండ్ దేశానికి చెందిన రాబర్ట్ రైక్ ఈ పరిచర్య ప్రారంభించినట్లు తెలిపారు. చిన్న పిల్లలు దైవరాజ్య వారసులని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎన్.పద్మారావు, దేవరాజ్, పాల్, ప్రభాకర్, సీమోన్, ఇందిర, ప్రతిమ, సమీక్ష, చిన్నారులు పాల్గొన్నారు.

జాగృతి కన్వీనర్ల నియామకం



ధర్పల్లి: మండలంలోని వివిధ గ్రామాలకు భారత జాగృతి కన్వీనర్లను నియమించినట్లు నియోజకవర్గ కన్వీనర్ సాయిచరణ్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారికి నియామక పత్రాలు అందజేశారు. నియోజకవర్గ విద్యార్థి విభాగం కన్వీనర్‌గా అవుసుల రాము, కోకన్వీనర్‌గా రాహుల్, గోవింద్‌పల్లి కన్వీనర్‌గా నవీన్, కోకన్వీనర్‌గా శేఖర్, రామడుగు కన్వీనర్‌గా ప్రమోద్, కోకన్వీనర్‌గా భానుచందర్, మైలారం కన్వీనర్‌గా సురేశ్, కోకన్వీనర్‌గా విజేందర్, దుబ్బాక కన్వీనర్‌గా గణేశ్, కోకన్వీనర్‌గా సురేశ్, చల్లగర్గె కన్వీనర్‌గా సురేశ్, కోకన్వీనర్‌గా ప్రసాద్, కేశారం కన్వీనర్‌గా శ్రీపాల్, కోకన్వీనర్‌గా గంగాధర్ నియమితులయ్యారు. సమావేశంలో మండల కన్వీనర్ ధర్మేశ్, సిరికొండ మండల కోకన్వీనర్ గంగాధర్, వినీల్, రూపేశ్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక చికిత్సపై అవగాహన

ఖలీల్‌వాడి : మానసిక రోగులకు డ్రగ్స్ వినియోగంపై గోవాలోని పనాజీలో జరిగిన ప్రైవేట్ సైకియాట్రిస్ట్ 24వ వార్షిక జాతీయ కాంగ్రెస్‌లో నగరానికి చెందిన వైద్యుడు ఆకుల విశాల్ మాట్లాడారు. మానసిక చికిత్సకు సంబంధించిన నూతన పద్ధతులపై చర్చించారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వాహకులు వైద్యుడు ఆకుల విశాల్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన డాక్టర్ కిషన్, ఫణికాంత్, మినాజ్ పాల్గొన్నారు.

బీఎల్‌ఎఫ్ బీఫామ్ అందజేత

మోపాల్: నిజామాబాద్ రూరల్‌నియోజకవర్గ బీఎల్‌ఎఫ్ అభ్యర్థి మేత్రి రాజశేఖర్‌కు ఎంసీపీఐ (యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ ఆదివారం హైదరాబాద్‌లో బీ ఫామ్ అందజేశారు. మద్దికాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ.. కులం, మతం, డబ్బు, మద్యం పేరుతో ఓటర్లను అనేక రకాలుగా ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. నిజామాబాద్ రూరల్ అభ్యర్థి మేత్రి రాజశేఖర్‌ను భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు సంగీత, అనిల్, రామ్మూర్తి, మోసిన్, గోపాల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనకు చరమగీతం పాడుదాం

- అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా..
- బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ



మంగళహారతితో ధన్‌పాల్‌కు స్వాగతం పలుకుతున్న మహిళ

సుభాష్‌నగర్: రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన సాగిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని శివాజీనగర్ మున్నూరుకాపు కళ్యాణమండపంలో రిటైల్ బట్టల దుకాణం గుమస్తాల ఆత్మీయ సమ్మేళనంలో, 8వ డివిజన్ సాయినగర్ రోడ్‌నెంబర్ 2లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ధన్‌పాల్ పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ధన్‌పాల్ మాట్లాడుతూ.. గుమస్తా సోదరులకు ఎల్లవేళలా అండగా నిలబడతానని హామీనిచ్చారు. ఇండ్లులేని పేదలకు ప్రధాని ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. నగరాన్ని సుందరీకరించి అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. నగరంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలే దర్శనమిస్తున్నాయని, అభివృద్ధి పేరుతో వందల కోట్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. బీజేపీకి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పడటం ఖాయమన్నారు. ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని, రాజకీయంగా ఒక్క అవకాశమిస్తే మరింత సేవ చేస్తానని పేర్కొన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచారంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి మఠం పవన్, నాయకులు వరలక్ష్మి, రవి, విజయ్, చిరంజీవి, ఫ్లోర్‌లీడర్ స్రవంతిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం, పుట్ట వీరేందర్, సుక్క మధు, కిషోర్, బంటు రాము, మెట్టు విజయ్, ఇల్లెందు ప్రభాకర్, బుస్సాపూర్ శంకర్, నాగరాజు, డివిజన్‌వాసులు పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో అధ్యక్షుడు సంతోష్, కృష్ణ, దోర్నాల రవి, పెద్ద ఎత్తున గుమస్తాలు, మహిళలు పాల్గొన్నారు.

దళిత ముఖ్యమంత్రి పేరుతో మోసం

ఖలీల్‌వాడి: దళిత ముఖ్యమంత్రి పేరుతో సీఎం కేసీఆర్ దళితులను మోసం చేశారని బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలో నిర్వహించిన మాదిగ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. త్వరలోనే బీజేపీ పార్టీ మీ అందరికి తీపికబురు చెబుతుందన్నారు. కేసీఆర్ ను ఫామహౌస్‌కి పరిమితం చేయాలన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను బీజేపీ పార్టీ కొనసాగిస్తుందన్నారు. వెంకటేశ్, కుమార్, గడ్డం రాజు,బాలకృష్ణ, మాదిగకులస్తులు పాల్గొన్నారు.

మున్నూరుకాపులకు కొండంత అండ బీఆర్‌ఎస్

- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బిగాల



గణేశ్‌గుప్తాను సన్మానిస్తున్న మున్నూరుకాపులు

నిజామాబాద్‌నాగారం: మున్నూరుకాపుల సమస్యలను తొమ్మిదేళ్లుగా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. నగరంలోని వినాయక మున్నూరుకాపు సంఘంలో ఆదివారం మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఏడు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో బిగాల మాట్లాడుతూ.. నగరంలోని ప్రతి మున్నూరుకాపు సంఘానికి, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజురు చేశామన్నారు. మున్నూరుకాపులకు రాజకీయాల్లో, వివిధ పదవుల్లో అవకాశం కల్పించామన్నారు. 2014కు ముందు నిజామాబాద్‌నగరం ఎలా ఉంది.. ప్రస్తుతం ఎలా ఉందనేది ఒకసారి ఆలోచించాలని ఆయన సూచించారు. నగరంలోని ప్రధాన రోడ్లను విశాలంగా మార్చామని, అంతర్గత రోడ్లను మెరుగుపర్చడంతో పాటు ప్రతికాలనీలో డ్రైనేజీలు నిర్మించామన్నారు. ఐటీ హబ్ నిర్మించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. నగరప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరడానికి మినీ ట్యాంక్ బండ్ నిర్మించామన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.400కే వంట గ్యాస్ ఇస్తామన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తామన్నారు. మేయర్ దండు నీతూకిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, సూదం రవిచందర్, కో ఆప్షన్ సభ్యులు దారం సాయిలు, కార్పొరేటర్ ఆకుల హేమలత శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, ఆకుల శ్రీశైలం, గాండ్ల లింగం, పుప్పాల రవి, ఎర్రం గంగధర్, కులచారి సంతోష్, చింతకాయల రాజు, నర్సింగ్, అనిల్ పాల్గొన్నారు.

డివిజన్లలో ప్రచారం

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా మూడోసారి గణేశ్‌గుప్తాను గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు, డివిజన్ ఇన్‌చార్జీలు, కార్యకర్తలు ప్రచారం చేశారు.

కేసీఆర్‌తోనే శ్రీరామరక్ష

నిజామాబాద్ నాగారం : అభివృద్ధికి లింగబేధం లేదని, కులమత ప్రాంత బేధాలు అలసే లేవని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. పద్మశాలీ అభివృద్ధికి అధిక నిధులు ఇచ్చామన్నారు. నగరంలోకి కేసీఆర్ కమ్యూనిటీ హాల్‌లో 16 తర్ఫల పద్మశాలీ సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ. కోటి 50 లక్షలతో పద్మశాలీ కల్యాణ మండపం, రూ. 50 లక్షలతో పద్మశాలీ హాస్టల్ నిర్మాణం పూర్తి చేశామన్నారు. కుల సంఘాలను గౌరవం ఇస్తూనే నగరాన్ని అభివృద్ధి చేశామన్నారు. రూ. 25 లక్షలతో భక్త మార్కండేయ ఆలయం పునఃనిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నగర అధ్యక్షుడు గుజ్జెటి వెంకట నర్సయ్య, కార్యదర్శి ఎనుగందుల మురళి, సత్యపాల్, పుల్లం హనుమండ్లు, కార్పొరేటర్ సిరిగాధ ధర్మపురి తదితరులు న్నారు. అలాగే హమ్మీ కాలనీ లో 52, 60 డివిజన్ల మైనారిటీలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నెహ్రూపార్క్‌ని ఆధునీకరించి ఫౌంటేన్ ఏర్పాటు చేశామని, నగరంలో 8 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి 4000 విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేస్తున్నామన్నారు.

నల్లవెల్లిలో భూపతిరెడ్డి ప్రచారం



ఇందల్వాయి: నల్లవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపతిరెడ్డి ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ కొరట్‌పల్లి ఆనంద్‌తో పాటు పలు గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌లో చేరారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి శేఖర్‌గౌడ్, వెంకట్ రెడ్డి, సుధాకర్, ఇమ్మడి గోపి, సంతోష్‌రెడ్డి, ఒడ్డె రాజు, గంగామణి, జమీల్ పాషా, బాబురావు, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా..

డిచ్‌పల్లి: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని బీజేపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కులాచారి దినేష్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి, ఘన్‌పూర్, అమృతాపూర్ గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీటీసీ కొత్తూరు మానస సాయి ఆధ్వర్యంలో ఖిల్లా డిచ్‌పల్లి, దూస్‌గాం తండా, బీబీపూర్ తండా, సాంపల్లి తండా, నాకాతండా. ఘన్‌పూర్ గ్రామాల యువకులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారికి దినేశ్‌కుమార్ పార్టీ కండువాలు వేసి బీజేపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డిచ్‌పల్లి ఎంపీపీ గడ్డె భూమన్న, వైస్‌ఎంపీపీ కులాచారి శ్యాంరావు, సర్పంచులు కులాచారి సతీశ్‌రావు, శివారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పానుగంటి సతీశ్‌రెడ్డి, పద్మారెడ్డి, కిషన్‌నాయక్, చంద్రకాంత్, చౌకి లక్ష్మణ్, విఠల్ పాల్గొన్నారు.

ఐకమత్యంగా ఉండి బీఆర్‌ఎస్‌ను ఓడించాలి

- మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి
- కాంగ్రెస్‌లో భారీ చేరికలు



మాట్లాడుతున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

డిచ్‌పల్లి: కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా ఉంటే బీఆర్‌ఎస్‌ను ఒంటిచేతితో ఓడించవచ్చని మాజీ మంత్రి పి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఎస్ఎల్‌జీ గార్డెన్స్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఒక కుటుంబం చేతిలో బందీగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ మాయ మాటలు వింటే మనం ఇబ్బందులు పడుతామన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలని కోరారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి ఇక్కడే ఉంటారని, ఇద్దరూ ఐకమత్యంతో పని చేసి కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని సుదర్శన్‌రెడ్డి సూచించారు. మీరు ఓటు వేసేది భూపతిరెడ్డికే అనుకోవద్దని, చేతి గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. కేవలం కమీషన్ల కక్కుర్తి కోసమే మంచిప్ప ప్రాజెక్టు డిజైన్‌ను మార్చారని ఆరోపించారు. డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అభివృద్ధి పనులను పక్కన బెట్టి తన సొంత ఆస్తులు పెంచుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే వైఖరితో విసిగిపోయిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరడం సంతోషంగా ఉందన్నారు. భూపతిరెడ్డి సమక్షంలో సుమారు వేయిమందికి పైగా బీఆర్‌ఎస్ కార్యకర్తలు, యువకులు, మహిళలు కాంగ్రెస్‌లో చేరారు.

డిచ్‌పల్లి, కొరట్‌పల్లి, మిట్టాపల్లి, యానంపల్లి, అమృతాపూర్, సుద్దులం, ధర్మారం(బి), కమలాపూర్ తదితర గ్రామాలకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేశ్‌రెడ్డి, ముప్ప గంగారెడ్డి, శేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, పొలసాని శ్రీనివాస్, ధర్మాగౌడ్, వాసు, శ్యాంసన్, మాజీ ఎంపీపీలు యాదగిరి, ఇమ్మడి గోపి, నవీన్ గౌడ్, సుమారు నాలుగువేల మంది పాల్గొన్నారు.

పురోహిత సమాఖ్య అధ్యక్షుడిగా శ్రీనివాసశర్మ



నిజామాబాద్ సిటీ: ఇందూరు గాయత్రీ అర్చక పురోహిత సమాఖ్య అధ్యక్షుడిగా శ్రీనివాసశర్మను సభ్యులు ఎన్నుకున్నారు. వినాయక్‌నగర్ అభయాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో ఆదివారం పురోహిత సమాఖ్య ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారి యుగంధర్ ఆధ్వర్యంలో సమాఖ్య అధ్యక్షుడిగా శ్రీనివాస శర్మను 160 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమాఖ్య నూతన ఉపాధ్యక్షుడిగా అయాచితం శ్రీహరిశర్మ, కార్యదర్శిగా పిట్టల సుభాష్‌శర్మ, కోశాధికారిగా భాష్యం కృష్ణమాచారి, ఉపకార్యదర్శిగా జోషి రవీందర్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి యుగంధర్ ప్రకటించారు. నూతన కార్యవర్గ సభ్యులను గౌరవ అధ్యక్షుడు వేలేటి పశుపతి శర్మ, పవన్ శర్మ, జనగామ చంద్రశేఖర శర్మ, అజయ్ సంగ్వాయి తదితరులు అభినందించారు.

బంగారు తెలంగాణ కేసీఆర్‌తోనే సాధ్యం

బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

సుభాష్‌నగర్: బంగారు తెలంగాణ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండలంలోని కులాస్‌పూర్‌కు చెందిన ఆయా పార్టీల యువకులు సుమారు 100 మంది నుడా చైర్మన్ ఈగ సంజీవ్ రెడ్డి, స్థానిక నాయకుడు జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బాజిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయాయని, బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని, ఎవరి మాటలు నమ్మొద్దన్నారు. అభివృద్ధి అంటే బీఆర్‌ఎస్ అని, ఆ పార్టీకే పట్టం కట్టాలని కోరారు. ఎంపీపీ కన్నీరాం, మండల అధ్యక్షుడు మొచ్చ శ్రీనివాస్, నాయకులు కన్నీరాం, నరేశ్, గంగారెడ్డి, సాయిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శశిధర్ రెడ్డి, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

అమరుల ఆశయ సాధనకు పోరాడుదాం



మాట్లాడుతున్న వేములపల్లి వెంకట్రామయ్య

ఖలీల్‌వాడి: అసమానతలు లేని సమాజ స్థాపన కోసం, ఆరోగ్య వంతమైన సమాజం కోసం అమర వీరుల ఆశయ సాధన కోసం పోరాడుదామని సీపీఐఎంఎల్ న్యూడెమాక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వేములపల్లి వెంకట్రామయ్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ కళ్యాణమండపంలో న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రామయ్య మాట్లాడుతూ.. భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం పోరాడి అమరులైన వారి ఆశయ సాధన కోసం ప్రజల్ని సమీకరించి పోరాటాలకు సిద్ధం కావాలని పిలునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల మధ్య విభజన రాజకీయాలు జరుగుతున్నాయని, ప్రస్తుతం జరగబోతున్న రాష్ట్ర ఎన్నికల్లో ప్రజావ్యతిరేక పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. న్యూడెమోక్రసీ ఏడు స్థానాల్లో పోటీ చేస్తున్నదని, పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, సహాయ కార్యదర్శి ఎస్ దాసు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పూరు భూమయ్య , నాయకులు పరుచూరి శ్రీధర్, నీలం సాయిబాబా, సూర్య శివాజీ, నడిపి భూమయ్య, జెల్ల మురళి, సాయి రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నిజామాబాద్ రూరల్: మండలంలోని ఆకులకొండూర్‌లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు మహాలక్ష్మి అమ్మవారికి బోనాలు సమర్పించారు. సర్పంచ్ అశోక్, వార్డు సభ్యులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

మిట్టాపల్లిలో ఊరపండుగ

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లిలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఊరపండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం, బోనాలను సమర్పించారు. సర్పంచ్ తేలు గణేశ్, ఎంపీటీసీ బాల గంగాధర్, ఉప సర్పంచ్ సరస్వతికిషన్, నాయకులు ఒడ్డెం నర్సయ్య, బిల్ల రమేశ్, వీడీసీ సభ్యులు గోపు రాజేశ్వర్, ఒడ్డెం రమేశ్, లక్కవత్రి శ్రీధర్, తేలు కర్రెన్న, గంగాధర్, పోషన్న, గణేశ్, గోపు వెంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయాలి



సిరికొండ: హైదరాబాద్‌లో ఈ నెల 11న నిర్వహించే మాదిగ విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ్ కోరారు. మండల కేంద్రంలో సభకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. సభకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్రమోదీ రానున్నట్లు పేర్కొన్నారు. సభను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. నాయకులు రాజేందర్, దీపక్, గణేశ్, రాజేందర్, సంతోష్, సాయన్న, సాయికుమార్, శంకర్, రాజలింగం, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,200	వెండి (కిలో)	77,000
22 క్యారెట్స్	57,350	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	50	75	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 మా ఊరి పొలిమేర-2 -11.00.10.30
భగవంత్ కేసరి -1.30, 7.20
విధి(తెలుగు)-4.30

స్క్రీన్-2 లియో(తెలుగు)- 1.40 ,10.20
మా ఊరి పొలిమేర-2(తెలుగు)-4.40
ఘోస్ట్(తెలుగు)-7.30

స్క్రీన్-3 కీడా కోలా(తెలుగు)-10.40,1.40, 4.40, 7.30, 10.15

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 నరకాసుర(తెలుగు)-10.35
కోలా(తెలుగు)-1.35 7.40
భగవంత్ కేసరి(తెలుగు)-4.15
ఘోస్ట్(తెలుగు)-10.20

స్క్రీన్-2 మా ఊరి పొలిమేర-2(తెలుగు)-1.15, 7.30,10.20 -లియో(తెలుగు)-4.05

స్క్రీన్-3 మా ఊరి పొలిమేర-2 -10.30
విధి(తెలుగు)-1.20
టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.45
కృష్ణ ఘట్టం(తెలుగు)-7.10

స్క్రీన్-4 శంకర్ దాదా ఎంబీబీఎస్ -9.40
ఘోస్ట్(తెలుగు)-1.15
నరకాసుర(తెలుగు)-4.10
లియో(తెలుగు)-7.10
భగవంత్ కేసరి(తెలుగు)-10.35

దేవి మా ఊరి పొలిమేర-2(తెలుగు)
నటరాజ్ టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)
లలితామహల్ భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్ కీడా కోలా(తెలుగు)

సంక్షిప్తం

నూతన కార్యవర్గాల ఎన్నిక

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గాజులపేట్, బోయిగల్లీకి చెందిన కుమ్మరిశాలివాహన యువజన(కుమ్మరి)సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంజయ్య, ఉపాధ్యక్షుడిగా యాదగిరి, కార్యదర్శిగా మహేశ్, కోశాధికారిగా నవీన్‌కుమార్, ఉప కార్యదర్శిగా బాల్‌రాజ్, సభ్యులుగా మణికాంత్, నర్సింహా, సాయినాథ్, ప్రమోద్‌కుమార్, అభినవ్, శేఖర్, రాజేశ్, మనోజ్‌కుమార్, రాహుల్, సాయిలు, శ్రీనివాస్, ఆకాశ్, రుతేష్, మణికాంత్, రాజేశ్ ఎన్నికయ్యారు.

గంగపుత్ర యూత్‌కమిటీ..

సుభాష్‌నగర్: నగరంలోని గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేస్తామని, చేపల మార్కెట్, ఇతర సమస్యల పరిష్కారానికి పాటుపడతామని నగర యూత్ కమిటీ అధ్యక్షుడు పల్లికొండ సునీల్ పేర్కొన్నారు. నగరంలోని సంఘం కార్యాలయంలో నగర యూత్ కమిటీ పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా పల్లికొండ సునీల్, ప్రధానకార్యదర్శిగా దుబ్బాక రాజు, కొప్పుల ప్రకాశ్‌ను ఎన్నుకున్నారు. గంగపుత్ర సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నామాల శంకర్, జిల్లా అధ్యక్షుడు అల్లుళ్ల నారాయణ, ఉపాధ్యక్షుడు ఉప్పల గంగాధర్, నగరంలోని 14 సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

ధర్పల్లి: మండలంలోని రామడుగు గ్రామస్తులు జెడ్పీటీసీ జగన్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి జగన్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ నల్ల సారికాహన్మంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు మహిపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గిరిజనులకు న్యాయం

సిరికొండ: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజనులకు న్యాయం జరుగుతుందని పార్టీ ఎస్టీ సెల్ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఎస్టీ సెల్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్, పోడు పట్టాల పంపిణీ, కొత్త జీపీలో నూతన భవనాల నిర్మాణం, యువతకు ఉద్యోగాలు కల్పించడంలో సీఎం కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. సంతోష్ నాయక్, బాలరాజ్‌నాయక్, శివాజీనాయక్, చందర్, గణేశ్, జీవన్, జయరాం, బలరాం తదితరులు పాల్గొన్నారు.

'నరకాసుర' నిర్మాణంలో ప్రతి ఒక్కరి కృషి



నిజామాబాద్ సిటీ: మూడు సంవత్సరాలపాటు అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని తీసిన నరకాసుర సినిమాలో నటించిన నటినటులు, తెర వెనుక పనిచేసిన చిత్ర బృందం కృషి ఎంతో ఉందని సినిమా దర్శకుడు సబాస్టిన్ అన్నారు. నగరంలోని ఓహోటల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మాత డాక్టర్ అజ్జ శ్రీనివాస్ అందించిన సహకారంతో సినిమాను విజయవంతంగా నిర్మించామన్నారు. హీరోయిన్లు అపర్ణ, నమ్రత, నిర్మాత అజ్జ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకుడు బాజిరెడ్డి జగన్ పాల్గొన్నారు.